శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**అల్లూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త** తుఫాన్ ధాటికి నారుమడులు నష్టపోయిన రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను అల్లూరులోని రైతు భరోసా కేంద్రం వద్ద కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వ్యవసాయ శాఖ ఎడి నాగరాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అక్కడకు విచ్చేసిన రైతులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్‌తో వరినారుమడులు పూర్తిగా దెబ్బతినడం వల్ల రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా కావలి నియోజకవర్గంలోని అల్లూరు మండల రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం కోరిన వెంటనే సబ్సిడీపై వరి విత్తనాలు సరఫరా చేసి రైతుకు అనుకూల ప్రభుత్వమని జగనన్న మరోసారి చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో జ్యోతి,అల్లూరు మండల వ్యవసాయ ఇన్‌చార్జ్ అధికారి లలిత, కావలి ఎయంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి నగర కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బీద రమేష్‌యాదవ్, బత్తుల భక్తవత్సలరెడ్డి, బత్తుల మోహన్‌రెడ్డి,మేడా శ్రీనివాసులురెడ్డి, కరీముల్లాషా ఖాదర్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## తుఫాన్ సమయంలో మెరుగైన సేవలు



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా విద్యుత్ స్తంభాలుపై చెట్లు పడి విద్యుత్ సరఫరాకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఇనమడుగు ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌బాబు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సిబ్బంది సహకారంతో చెట్లను తొలగించి స్తంభాలు, విద్యుత్ లైన్లు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి సకాలంలో ఇనమడుగు గ్రామంలో విద్యుత్ సరఫరా అందించిందుకు ఆదివారం ఇనమడుగులోని సత్యానంద ఆశ్రమంలో ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌బాబును శాలువా, పూలమాలతో ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఆపత్కర సమయంలో సకాలంలో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా అందించేలా కృషి చేసిన ఏఈ రమేష్‌బాబును, వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగుకు చెందిన గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని రమేష్‌బాబును ప్రత్యేకంగా అభినందించారు.

## సోమేశ్వరాలయ పూర్వ వైభవానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి కృషి



**అనంతసాగరం ,డిసెంబర్9,ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల సోమేశ్వరాలయ పూర్వ వైభవం వచ్చేలా నిర్మాణ పనులు చేపట్టాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరులోని మేకపాటి కాంప్ కార్యాలయంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు, అనంతసాగరం మండల నాయకులతో కలసి నిర్మాణ విషయమై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రాచీన చరిత్ర కలిగి ప్రసిద్ధిగాంచిన సోమేశ్వరాలయం 2020లో నివర్ తుఫాన్ కారణంగా వచ్చిన వరదలతో కొంతమేర ధ్వంసమైన విషయం తెలిసిందే. ఆలయ పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో దేవాదాయ ధర్మాదాయ శాఖల ద్వారా కోటి రూపాయల నిధులతో పాటు దాతల సహకారంతో కామన్‌గుడ్‌ఫండ్ కింద 50లక్షల రూపాయలు కలసి మొత్తం 1.50కోట్ల రూపాయల తో ఆలయాన్ని పునర్నిర్మించే పనులు చేపడుతున్నట్లు వివరించారు. జలాశయం ఉండడంతో భక్తులతోపాటు పర్యాటకులు ఈ ఆలయానికి వస్తుంటారని ప్రముఖ శైవక్షేత్రంగా ప్రఖ్యాతి గాంచిన ఆలయ నిర్మాణం ఆధ్యాత్మికత విరాజిల్లేలా సాగాలని, దేవాలయ నిర్మాణం త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 14న ఆలయ పునర్నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు సమీక్షలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఉప్పల విజయ్‌కుమార్, నాయకులు గుండుబోయిన వెంకటరమణ, అర్చకులు రామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస వనభోజనాల ఏర్పాట్లను పరిశీలించిన ముక్కాల



**నెల్లూరు,డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య** నేడు నగరంలోని స్థానిక ఎస్వీజిఎస్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఆర్యవైశ్య కార్తీకమాస వనభోజనాల మహోత్సవాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ పేర్కొన్నారు. వనభోజనాల ఏర్పాట్లను శని వారం అర్బన్ ఆర్యవైశ్యసంఘం నాయకులుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తు వాసవిమాత ఆశీర్వాదంతో నేడు కన్నుల పండుగలా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశామ న్నారు. సుమారు 10వేలమందికి పైగా పాల్గొన్నా సరిపోయే విధంగా ఏర్పాట్లు చేశామని,అంతకుమించి ప్రజ లు వచ్చినా సరిగ సదుపాయాలు చేస్తామన్నారు. ఉదయం 10 గంటలకు పూజా కార్యాక్రమాలు ప్రారం భమౌతాయన్నారు. అలాగే సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జరుపనున్నామన్నారు. అనం తరం సాంస్కృతిక కార్యక్రమాలు, వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తామని, అందరూ పాల్గొని తీర్ధ ప్రసా దాలు స్వీకరించి తరించాలని ఆయన కోరారు. అర్బన్ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పేర్ల సీతారామారావు, సభ్యులు శ్రీరాం సురేష్, అప్పల సత్య, మేడ కామేశ్వరరావు, పెట్టుగాని సత్యం, కొమ్ము రవి, సుబ్బయ్య, పెంచల నరసింహస్వామి, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో2542కేసులు పరిష్కారం



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 2542 కేసులు పరిష్కారమయ్యాయి. ఇందులో క్రిమినల్ కేసులు 3 కాగా.. 2539 కేసులు సివిల్‌తో పాటు వివిధ బ్యాంకులకు సంబంధించిన కేసులుకేసులు పరిష్కారం కాగా.. దీనికి సంబంధించి 55 లక్షలు సెటిల్‌మెంట్ కావడం జరిగింది.ఈ మెగా లోక్ అదాలత్‌లో బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్ ప్రత్యేకంగా లబ్దిదారులతో చర్చించి మొండి కేసులను ఎట్టకేలకు పరిష్కారం చేసుకున్నారు.ఈ మెగా లోక్ అదాలత్‌లో బ్యాంకులు, ప్రత్యేకంగా లబ్దిదారులతో చర్చించి మొండి కేసులను ఎట్టకేలకు పరిష్కారం చేసుకున్నారు ఈ మెగా లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య , అడిషనల్ జుడీషియన్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయని, సభ్యులు న్యాయవాదులు ఎస్‌బీఐకి చెందిన కోవూరు, అల్లూరు, రాజుపాలెం, కొడవలూరు, ఇనమడుగు, సంగం, బ్రాంచిలకు చెందిన మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఉన్నారు.

## మోటార్ సైకిల్ , లారీ ఢీ



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి రామన్నపాలెం గేట్ సమీపంలో శనివారం రాజు పాలెం నుంచి కోవూరు వైపుకు మోటార్ సైకిల్‌లో వస్తున్న ఇరువురు యువకులను లారీ ఢీకొంది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న చరణ్‌తేజ్, సుస్సేన్ అనే ఇరువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటాం : మంత్రి కాకాణి



**తోటపల్లిగూడూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** మండలంలోని అనంతపురం గ్రామంలో తుఫాన్‌కు దెబ్బతిన్న రొయ్యల కుంటలను పరిశీలించిన మంత్రి కాకాణి రైతులతో, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలు తుఫాన్‌కు తీవ్రంగా ప్రభావితమయ్యాయని, నష్టపోయిన వ్యవసాయ ఉద్యానవన రైతులే కాకుండా రొయ్యల సాగు చేస్తున్న రైతులందరికి నష్టపరిహారం అంద జేస్తామన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించినప్పుడు ఎన్‌డీఆర్‌ఎఫ్ విధానాల మేరకు నష్టపరిహారం చెల్లింస్తుంటారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా విధానాలను కూడా సడలించి నష్టపరిహార ధరలను పెంచి రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ వ్యత్యాసాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. దెబ్బతిన్న పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో లెక్కించుటకు ఎన్యూమరేషన్ తొందర్లోనే ప్రారంభమవుతుందన్నారు. వరి నారుమడి దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సిడీతో మేలు రకం విత్తనాలు అందిస్తామన్నారు ఇందుకోసం ఒరిస్సా రాష్ట్రం నుండి ఇప్పటికే 500 టన్నుల సేకరించామని, మరికొద్ది రోజుల్లో మరో 500 టన్నులు తెప్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వారంగంలో జరిగిన నష్టాన్ని అంచనాలు తయారు చేసి ఆక్వా రైతులను కూడా ఆదుకుంటామ న్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభు త్వమని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పించి నందువల్ల భారీగా విరుచుకుపడిన తుఫాన్‌లో సైతం ప్రజలు ఇళ్లలోనే భద్రంగా ఉండగలిగారన్నారు. ఎవరిని సహాయ పునరావాస కేంద్రాలకు తరలిం చాల్సిన ఆవశ్యకత కలగలేదన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, మత్స్యశాఖ జాయింట్ డైరక్టర్ నాగేశ్వరరావు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి



**వింజమూరు ,డిసెంబర్9,ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో ఉదయగిరి నియోజకవర్గంలో రైతులు సాగుచేసిన పంటలను నష్టపోయిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొలినేని వెంకటరామారావ్ డిమాండ్ చేశారు. శనివారం వింజమూరు మండలంలో మిచౌంగ్ తుఫాన్ వలన దెబ్బతిన అరటి, తమలపాకు తోటలను స్థానిక నాయకులతో కలసి పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వరి,మిరప, పొగాకు, తమలపాకు, అరటి, ఉద్యానవన పంటలు వేలాది ఎకరాల్లో దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం పంటల భీమా చెల్లించకుండా మోసం చేసు_ందన్నారు. కేంద్ర ప్రభుత్వ పసల్ భీమాతో రాష్ట్ర ప్రభుత్వం ఏమేరకు రైతులకు సాయం చేసిందో తెలియజేయాలన్నారు. పంట నష్టంలో నిబంధనలను పక్కనపెట్టి రైతులను ఆదు కోవాలని కోరారు. ఉద్యానవన పంటలన్నీ నేలకొరిగి నీటి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అనేక చోట్ల రహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతిని ప్రయాణం చేయాలంటే నరకం కన్పిస్తుందన్నారు. ప్రజల ప్రభుత్వమని చెప్పుకోవడమే తప్ప ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. తక్షణమే స్పందించి పంటనష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాథరెడ్డి, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్, ఉదయగిరి క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, టిడిపి అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య, వింజమూరు పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, యూనిట్ ఇన్‌చార్జ్ పాములపాటి మాల్యాద్రి, రామ్మోహన్, జనసేన నాయకులు బండారు సత్యనారాయణ, కమతం శ్రీనివాసులు, జనసేన ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్, షేక్ షరీఫ్, పేరిచర్ల వెంకటసుబ్బారావ్, దాసరి శ్రీనివాసులు, జిల్లెల్ల కొండలరావ్, బి.ఏడుకొండలు, హరీష్, వివేక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు మాలకొండ స్వామి - జిల్లా రిజిస్ట్రార్

**వలేటివారిపాలెం డిశంబరు 9, ప్రభాతవార్త** మాలకొండ స్వామి మహిమాన్వితుడని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్,ప్రకాశం జిల్లా రిజిస్ట్రార్ టి.ఉపేంద్రరావులు అన్నారు. మండలంలోని మాలకొండ నందలి శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం కుటుంబ సమేతంగా మాలకొండ వచ్చారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మాలకొండలో వారంలో ఒక్క శనివారం మాత్రమే మానవులకు దర్శనకలి ్పంచే ఏర్పాట్లు ఉండడం ఓ ప్రత్యేకత అన్నారు.మాలకొండలో ఉన్నట్లు తెలిపారు. వీరితోపాటు పలువురు భక్తులు స్వామివారిని దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.తద్వారా స్వామివారికి రూ.9,72,660ల మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అ ష్టోత్తర పూజల వలన రూ.12,350లు, కుంకుమా ర్చన పూజల ద్వారా రూ.30,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.31,800లు,వాహనపూజల వలన రూ.2,920లు,ప్రత్యేకదర్శనం రూ.2,51,800లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,000లు, రూముల అద్దెలు రూ.25,040లు,కవర్లు అమ్మకం వలన రూ.7,500లు, అన్నదానం నిమిత్తం రూ.3,95,800లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,58,950లు,విరాళాలు వలన రూ.51,500లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అరకా మహేష్‌తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తులకు దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# ఖర్చు,కాలయాపన లేని అంతిమ తీర్పు లోక్‌అదాలత్‌తోనే సాధ్యం

కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త కోర్టుల్లో పెండింగ్‌లో వున్న కేసులు, ఖర్చు, కాలయాపన అంతిమ తీర్పు లోక్‌అదాలత్‌లోనే సాధ్యమవుతుందని, ఇరు పార్టీల వారు సమన్యాయం పొందవచ్చని కావలి సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ తెలిపారు. కావలి సబ్‌కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ లోక్‌అదాలత్‌లో 295 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అలాగే దాదాపు 80 లక్షల రూపాయల నగదును పరిష్కరించడం





జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి, కావలి న్యాయవాద సంఘం కార్యదర్శి జయప్రకాష్, న్యాయవాదులు అభిషేక్, ఐ.సాయిప్రసాద్, వేణు, గోపాల్‌రెడ్డి, కలీల్ రోజ్‌దార్, కెనడీ, జగన్మోహన్‌రావు, శేషుప్రసాద్, సురేంద్రరెడ్డి, సుబ్బానాయుడు, సాయిప్రసాద్, శ్రీదేవి, సీనియర్ న్యాయవాదులు, లోక్‌అదాలత్ మెంబర్ మాలకొండారెడ్డి,పోలీసులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

# మంత్రి మేకపాటి జ్ఞాపకార్థం ‘అన్న’మాట నిలపడమే ధ్యేయం

**ఆత్మకూరు ,డిసెంబర్9,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి తన కుటుంబాన్ని ఎంతో ఆదరించి ప్రజా ప్రతినిధిగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకొచ్చి ఇలా పుట్టిన గడ్డపై మమకారం ఉన్న ప్రతి ఒక్కరిని ఒకతాటిపైకి తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేదికే ఆత్మకూరు డెవలప్ మెంట్‌ఫోరం .డిసెం బర్ 10తో ఎడిఎఫ్ ఏర్పాటై తొలి సంవత్సరం పూర్తి చేసుకుంటుంది. ఎడిఎఫ్ పయనం ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా మేకపాటి విక్రమ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఆరోజుకి అప్పటికి ముచ్చటగా ఆరునెలలు. అంటే 180 రోజుల్లో మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజ కవర్గం లో ప్రతి పంచాయతీలో , వార్డులో, మజరా గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించారు. నియోజకవర్గంలో చాలా చోట్ల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రవేటు భాగస్వామ్యంతోడైతే నియోజకవర్గాన్ని మరింత వేగంగా అభివృద్ధి చేసుకోవచ్చనే ఆయన మరదిలో వచ్చినదే ఈ ఆలోచన. ఈ ఆలోచనతో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన సొంత ఊరికి సేవ చేయాలనే ఉద్దేశం ఉన్న ప్రతి ఒక్కరిని కలుపుకొని మన ప్రాంతాన్ని ప్రభుత్వ సహకారం, ప్రవేటు భాగస్వామ్యంతో వే గంగా అభివృద్ధి చేసుకోవచ్చనే భావన వారందరిలో కలిగించారు. అంద రితో స్వయంగా మాట్లాడి 2022 డసిఎంబర్10న నియోజకవర్గ అబి వృద్ధికోసం ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ప్రారంభించిన నాటి నుండి నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధిపనుల్లో భాగంగా తన సోద రుడు దివంగత ఐటిశాఖామంత్రి మేకపాటి గౌతంరెడ్డి తలపెట్టిన ఆత్మ కూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టారు. విద్యాధికుడైన మేక పాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో పలు పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం పూర్తయి అందరికి అందుబాటులోకి రావడంతో ఎడిఎఫ్ గురించి నియోజకవర్గానికి చెందిన బయట ప్రాంతాల్లో నివసించే వారికి మరింత అవగాహన పెరిగి భాగస్వాములుగా మారేందుకు ముదుకొచ్చారు. అంతటితో ఆగక ఎడిఎఫ్ బెంగుళూరు చాప్టర్‌ను ఆవిష్కరించి ఇక్కడ వారైనా అక్కడి వారిని భాగస్వాములను చేసి ఎడిఎఫ్ ను మరింత విస్తృతం చేశారు. దీంతో పుట్టిన ఊరిపై మమకారం ఉన్న పలువురు సంపన్ను లు,వ్యాపార వేత్తలు, ఎడిఎఫ్ ద్వారా తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని మేకపాటి విక్రమ్‌రెడ్డి వెంట నడిచేందుకు సిద్ధమ య్యారు. ఈ ఒక్క సంవత్సరంలోనే నియోజరకవర్గంలో 100కు పైగా పాఠశాలల్లో డిజిటల్‌క్లాస్‌రూంల ఏర్పాటుతో పాటు సంగంలో ఐటిఐ కళాశాల నిర్మాణానికి సైతం దాతల సహకారంతో అడుగులు వేశారు.

ఆత్మకూరు నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో బస్టాండ్‌నిర్మాణాలు చేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులను సమకూర్చేందుకు వ్యవసాయాధారిత నియోజకవర్గం కావడంతో వారికి ఉపయోగకరంగామార్చేందుకు ఇలా ప్రజలకు ఉపయోగపడే విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ఎడిఎఫ్ పనిచేసే విధంగా విధానాలను రూపొందించిముందుకు సాగుతున్నారు. ఆత్మకూరు డెవలప్ మెంట్‌ఫోరం గురించి తెలుసుకున్న అనంతపురం జిల్లా శింగనమల శాసనసభ్యురాలు జొన్నలగడ్డ పద్మావతి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి మీద ఉన్న అభిమానం, మేకపాటి కుటుంబంపై గౌరవం వెరసి ఆమె కోటి రూపాయలను డిజిటల్ లైబ్రరీతోపాటు మరికొన్ని అభివృద్ధి పనులు చేసేందుకు సహకారం అందించారంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎడిఎఫ్ ప్రతిష్ట ఏ మేరకు విస్తరించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక పని ప్రారంభానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కృషి , పటుట్దలతోపాటు కార్యాచరణ, ప్రణాళిక ఉంటే అభివృద్ధిని చేసి చూపించవచ్చని మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యునిగా ఎన్నికైన కొన్ని నెలల్లోనే చేసి చూపిస్తున్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా సాగుతున్న ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరందినదినాభివృద్ధి చెంది నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించాలి. ఎంతోమంది ప్రజలకు మరింత మేలు జరగాలి.



## రేపు శివాలయంలో సామూహిక పూజ



**కలువాయి డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరీ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం నందు ఆదివారం 108 మంది దంపతులతో సామూహిక పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతి ఏడాదిలాలే నిర్వహించే సామూహిక పూజా కార్యక్రమం ఆలయ నిర్వాహకులు కెవి నరసింహారావు ఆశీస్సులతో శివభక్త మండలి ఆద్వర్యంలో వేదపండితుల చే వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో భాగంగా స్వామి వారికి పంచామృతాభిషేకం,భస్మాభిషేకం, అదేవిధంగా అమ్మవారికి కుంకుమపూజ జరగనున్నట్లు వారు తెలిపారు.భక్తులకు ఉచిత పూజా సామాగ్రితోపాటు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్త మండలి ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## టిడిపి హయాంలోనే అభివృద్ధి



**సీతారామపురం డిసెంబర్ 9 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి గ్రామంలో టిడిపి కార్యకర్త ఇర్ల సువార్తమ్మ వర్ధంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు,మాజీ జడ్‌పిచైర్మన్ చెంచలబాబుయాదవ్ పాల్గోన్నారు ముందుగా ఇర్ల సువార్తమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పోరేషన్లు నిర్వీర్యం అయ్యాయని ఎస్‌సిలపై అరాచాకాలు పెరిగాయని ఆయన పేర్కున్నారు.ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందని అన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా మూడు హైవే రహదారులను టిడిపి హయాంలోనే మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.జగన మోహన్‌రెడ్డి ఎస్‌సిల ఓట్లతో గద్దెనెక్కి ఎస్‌సిలనే అణగదొక్కుతున్నారని వారు విమర్శించారు.అనంతరం మాజీ జడ్‌పిటిసి కలెవెల జ్యోతి మాట్లాడుతు టిడిపి హయాంలోనే మారంరెడ్డిపల్లి గ్రామం అభివృద్ధి చెందిందని రోడ్లు,త్రాగునీరు,టిడిపి హయాంలోనే గ్రామానికి మంజూరు కావడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో గాజులపల్లి చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, నెలటూరు జాషువా, జమ్మలమడుగు ఇజ్రాయిల్ ,కలెవెల బాలస్వామి,కరుణాకర్‌రెడ్డి,కలెవెల బాబు, ఇర్లా నాగేంద్ర, పెద్ద గౌస్, రాజేష్ పాల్గోన్నారు.

## ఈనెల 10న వెంకయ్యస్వామి సన్నిధిలో వన బోజనాలు

**వెంకటచాలం డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ఈనెల 10 న గొలగమూడి వెంకయ్యస్వామి సన్నిధలో ఫన్‌పార్కు కన్వెన్షన్ హాల్ లో కార్తీక వనబోజనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా గౌడ్‌నాయకులు కోసూరు వెంకట సుబ్బయ్యగౌడ్, అనికేపల్లి మాజీ ఎంపిటిసి సభ్యురాలు కోసూరు పద్మగౌడ్ పిలుపునిచ్చారు. గౌడ సంఘం వారందరు కుటుంబ సమేతంగా హాజరై శివాభిషేకము నందు పాల్గోని శివపార్వతుల కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయించిన కౌన్సిలర్ జయంతి



**బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త :** తుఫాన్ వల్ల విద్యుత్‌స_ంబాలు పడిపోయి ప్రజలు ఇబ్బంది పడుతుండగా వెంటనే స్పందించిన ఆమె ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి వెంటనే విద్యుత్‌స్తంబాలు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆమె అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తుఫాన్ సమయంలో కట్టపైన ఇబ్బందులు పడుతున్న వారికి ఆమె సొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యానాదిరెడ్డి, కౌన్సిలర్ కంతా అనంతమ్మ,వైసిపి నాయకులు మోర్ల భరత్ , పుచ్చకట్ల పెంచలయ్య, బిట్రగుంట సురేష్,పి.మల్లి, సచివాలయం సిబ్బంది తదితరలు పాల్గోన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ప్రసన్న 2 లక్షలు సహాయం



**బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త :** తుఫాన్ కారణంగా బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కోనేటిమిట్ట వద్ద ఓ ఇంటిపై చెట్టువిరిగిపడి నూర్జహాన్‌బేగం అనే మహిళ తలకు గాయమై మృతి చెందింది. ఆమె వైద్యశాలలో చికిత్స పొందుతు మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎన్‌ఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా ఆకుటుంబానికి 2 లక్షల రూపాయాలు ఇస్తున్నట్లు ప్రకటించారు.అలాగే ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు.

## పశువులు నీరు తాగే గుంటల్ని ఆక్రమించుకున్నా పట్టించుకోని ఎమ్మెల్యే




**కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో పశువులు నీరు తాగేందుకు ఏర్పాటు చేసిన నీటి గుంటల్ని సైతం ఆక్రమించినా పట్టించుకోని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మనిషా, పశువా అంటూ సిపిఐ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా రైతు సంఘం జిల్లా నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. పశువులు నీరు తాగే గుంటల్ని ఆక్రమించుకొని లేఅవుట్లు వేస్తుంటే చూస్తూ ఎమ్మెల్యే భాగస్వామ్యంగా మారారని దుయ్యబట్టారు. మూగజీవాల్ని ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యేకు తగిన శాస్తి జరుగుతుందన్నారు. కావలి పట్టణంలో పంట కాలువలను సైతం పూడ్చేసి లేఅవుట్లను అక్రమంగా వేశారన్నారు. దీంతో రైతులకు నీరు పారుదల లేకుండా అడ్డుకట్టవేశారన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్‌లు చోద్యం చూడటం ఏమిటని ప్రశ్నించారు. మిచౌంగ్ తుఫాన్ తీవ్రతకు జిల్లాలోని రైతాంగం తీవ్ర స్థాయిలో నష్టపోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత రంగం కోలుకోలేని స్థాయిలో తీవ్రంగా నష్టపోయిందన్నారు. వారిని ఆదుకోవాలన్నారు. ఈ తుఫాన్ ప్రభావంతో వెంకటగిరి, నెల్లూరులోని చేనేత కార్మికులు బాగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిర్చి, పొగాకు, అరటి తోటలకు సంబంధించి పలు రకాల మెట్ట ప్రాంత రైతులు లబోదిబోమంటున్నారన్నారు. ప్రభుత్వ సహాయం కోసం నిరీక్షిస్తున్నారన్నారు. ఒక పక్క వర్షాలు లేక రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారన్నారు. పురుగు మందుల ధరలు ఆకాశాన్నంటడంతో వ్యవసాయం ఇబ్బందుల్లో పడిందన్నారు. రైతులకు విత్తనాల్ని ప్రభుత్వమే సరఫరా చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ జిల్లాలో వున్నప్పటికి రైతులకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో చెట్లు పెరిగి వాటర్ సమస్య ఏర్పడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో విస్మరించిందని దుయ్యబట్టారు. సోమశిల జలాలను డెల్టా ప్రాంతానికే కాకుండా నాన్ డెల్టా ప్రాంతానికి కూడా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుల పంట వివరాలతో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగాని పక్షంలో సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి రైతుల గోడును వినిపిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, సిపిఐ సీనియర్ నాయకులు దమ్ము దర్గాబాబులు పాల్గొని మాట్లాడారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

**కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త :** భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, న్యాయవాది చింతాల వెంకట్రావు తెలిపారు. కావలి పట్టణంలోని చింతాల వెంకట్రావు కార్యాలయంలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించిందన్నారు. అలాగే రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందన్న ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎల్.సురేష్‌బాబు, పట్టణ అధ్యక్షులు అనుమాలశెట్టి వాసు, మహిళా అధ్యక్షురాలు మానస, బోగోలు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జలదంకి మండల అధ్యక్షులు దివి నరేంద్రచౌదరి, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మధు, రూరల్ మండల అధ్యక్షుడు కరుణాకర్, 12వ వార్డు ఇన్‌చార్జ్ చార్లెస్, సీనియర్ నేతలు ఎల్.వెంకటేశ్వర్లు, మునుస్వామి, జోడో యాత్ర సమన్వయకర్త కుంతూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు.

## సోమిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** గిరిజన యానాది అభివృద్ధి సంస్థ అధికారిపై ఫోన్ కాల్‌లో బెదిరింపులకు పాల్పడిన సోమిరెడ్డిని వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని వైసీపీ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సెల్ నేత పాలకీర్తి రవి డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. మహిళా ఉద్యోగికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. సోమిరెడ్డి గిరిజనుల వ్యతిరేకి అని విమర్శలు చేశారు. అవినీతిపరుడైన కేసీ పెంచలయ్య కారును సీజ్ చేసినందుకు అమాయక గిరిజనులను తీసుకున్న 16 మంది కార్లు కూడా సీజ్ చేయమనడం సరికాదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో పోటీ చేస్తే ఎప్పటికి గెలవలేరన్నారు. పెంచలయ్య ఐటీడీఏ పరిధిలో కాంట్రాక్టు వర్కులు చేశారని, ఆ వర్కులన్నింటిలోనూ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆ అవినీతిపై తక్షణమే విచారణ చేయాలన్నారు. అమాయక యానాదులను మోసం చేస్తూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెడుతున్నారన్నారు. కేసీ పెంచలయ్యపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వేపల్లి నియోజకవర్గం యానాది బిడ్డలు గోపాల్, పోలయ్య, వెంకయ్య, చెంచయ్య, విజయనిర్మల, రోజారాణి, కామాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టెంపో , లారీ ఢీ



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి సాయిబాబా గుడి సమీపంలో శనివారం తెల్లవారుజామున కాకినాడ నుంచి శబరిమలైకు వెళ్తున్న అయ్యప్ప భక్తుల టెంపో లారీని ఢీకొంది. ఈ సంఘటనలో టెంపోలో ప్రయాణిస్తున్న 5 మంది అయ్యప్ప భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. గాయాలైన వారిని కోవూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్య సేవల కోసం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో రామచంద్రాపురంకు చెందిన రామకృష్ణ, పాసలపూడికి చెందిన అప్పలస్వామి, చింతలు, ఈస్ట్ గోదావరికి చెందిన శ్రీనివాసరావు, వెంకట్రావులు ఉన్నారు. విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులతో ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడారు. శబరిమలై యాత్రకు వెళ్లే అయ్యప్ప భక్తులు రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని మరలా యాత్రను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## తుఫాన్‌కు దెబ్బతిన్న దళిత, గిరిజన వాడల్లో సహాయం అందజేయాలి




**కావలి, డిసెంబరు 9 ప్రభాతవార్త :** ఇటీవల సంభవించిన తుఫాన్‌కు అనేక మండలాలతో పాటు తీర ప్రాంత గ్రామాలలో ఎక్కువ నష్టం జరిగిందని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. దళిత, గిరిజన వాడలలో వెంటనే తుఫాన్ సహాయాన్ని అందజేయాలని డిమాండ్ చేస్తూ కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో నీరు వున్నప్పటికీ ప్రభుత్వం ద్వారా అందజేసే సహాయం రాలేదన్నారు. తాళ్ళపాళెం దళితవాడ, అల్లూరు దళిత, గిరిజనవాడలు, సింగపేట గిరిజనవాడ, బోగోలు మండలం రామస్వామిపాళెం,యానాది కాలనీలలో తుఫాన్ బాధితుల పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. అయితే వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, నగదును పంపిణీ చేయలేదన్నారు. అధికారులు ఇప్పుడు నీళ్లు లేవు కదా అని కుంటి సాకులు చెబుతున్నారన్నారు. దళిత, గిరిజన మహిళలు ధర్నా చేసినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే కొన్ని కాలనీలు నీటిలో వున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి తుఫాన్ సాయం కోసం ఎదురుచూస్తున్న బాధితుల్ని వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం కట్టించిన ఇళ్లు అన్ని ఉరుస్తున్నాయన్నారు. అవి నివాసయోగ్యంగా లేవన్నారు. అంతర్గత రోడ్లు సరిగా లేకపోవడంతో ఇళ్లలోకి నీరు వస్తున్నాయన్నారు. ఇప్పటికే పనులు లేక దళిత, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని వెంటనే ఇవ్వాలన్నారు. నీరు నిల్వ వున్న కాలనీలలో మోటార్ల ద్వారా నీటిని తీసివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కు మోహన్‌రావు,జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి వెంకటరత్నం, లక్ష్మినర్సు, చలంచర్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల రహదారిని కమ్మేసిన ముళ్ళకంపచెట్లు

**ఆత్మకూరు ,డిసెంబర్9,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం నుండి సోమశిల వైపు వెళ్ళేందుకు చెరువు కట్ట సమీపంలోముళ్ళకంపచెట్లు 70శాతం రోడ్డుని కమ్మేయడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా ఏర్పడింది. గత కొద్దిరోజులుగా ఏపుగా పెరిగిన ఈ చెట్లతో ఇక్కడి వాహనదారులు ఇబ్బందిపడుతుండగా ఇటీవల కురిసిన వర్షాలకు ఈచెట్లు మరింతగా ముందుకు వంగి రోడ్డుపైకి వచ్చేసాయి. దీంతో అటుగా వెళ్ళే వాహనదారులకు ముళ్ళకంపచెట్లతో తీవ్ర ప్రమాదకరంగా ఏర్పడింది. సంబంధిత అధికారులు వీటిని వెంటనే తొలగించాల్సిందిగా లేకుంటే రహదారిని కమ్మేసిన ఈ చెట్ల వలన ఎదురెదురుగా వచ్చే వాహనదారులకు ప్రమాదం కలిగే అవకాశం ఉందని వారు కోరుతున్నారు. గతంలో పలు వాహనాలకు ఈ మలుపు వద్ద ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయపడిన విషయం తెలిసిందే.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో అన్ని వసతులు -డా॥ శివ



**వలేటివారిపాలెం డిశంబరు 9, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో అన్ని రకాల పరీక్షలు, మందులు అందు బాటులో ఉన్నాయిని స్దానిక వైద్యాధికారి డాక్టర్ శివ తెలిపారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.అర్హత లేని ప్రైవేటు వైద్యులు వద్దకు వెళ్లి అధిక వ్యయప్రయాసలు పడొద్దని ఆయన సూచించారు. శనివారం ఆయన వలేటివారిపాలెంలో పాత్రికేయులుతో మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్దితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. వీటి పట్ల అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.ఎటువంటి ఆరోగ్యసమస్య వచ్చినా స్దానిక పిహెచ్‌సీలో బిపీ,షుగర్,యూరిన్,హెచ్‌బి,ఆర్‌బిఎస్,గుండెజబ్బు తదితర వ్యాధినిర్ధారణ పరీక్షలు, సుశిక్షితులైన వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు.అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో కండా అర్హత,అనుభవం,అవగాహన,గుర్తింపు,శిక్షణ లేని ప్రైవేటు వైద్యులు వద్దకు వెళ్లి సమస్యలు కొనితె చ్చుకోవద్దని ఆయన వివరించారు. ప్రజలంతా గమనించి స్దానిక ఆరోగ్యకేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. సీహెచ్‌వో శివరామయ్యతోపాటు పలువురు వైద్యసిబ్బంది ఉన్నారు.

## సింగనపల్లిలో రాత్రిపూట నాయకుల నివాసంలోనే భోజనాలు,బస



**మర్రిపాడు,డిసెంబర్9,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం సింగనపల్లి సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రాత్రిపూట గ్రామాల్లో స్థానిక నాయకుల నివాసంలోనే భోజనం బస కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులునాయుడు , స్థానిక వైసిపి నాయకకులు కాశిరెడ్డి , సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు , సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు , ప్రజలు , లబ్ధిదారులతో ప్రభుత్వ పథకాలు , స్థానికంగా ఉన్న సమస్యలు, గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు , నాయకులు కార్యకర్తలు సమస్యలు, పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు , నాయకులు , కార్యకర్తలు సమస్యలు, పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు

## చంద్రపడియలో పశువిజ్ఞానబడి



**వింజమూరు,డిసెంబర్9,ప్రభాతవార్త :** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీలో ని చంద్రపడియ గ్రామంలో తమిదపాడు ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి కొమ్మి కోటేశ్వరరావ్ ఆధ్వర్యంలో పశుపో షకులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కోటేశ్వ రరావ్ మాట్లాడుతూ పశుపోషకులు పశుఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. జీవాలకు ప్రస్తుతం పారుడు రోగం వచ్చే ప్రమాదముందని కావున టీకాలు వేయించాలన్నారు. అత్యవసర పశువైద్య నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశు అంబులెన్స్ 1962 ను వినియోగించుకోవచ్చన్నారు. అనంతరం పశువులకు అవసరమైన మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో బుక్కాపురం రైతుభరోసాకేంద్ర సహాయకులు హజరత్తయ్య, మహేష్, భార్గవ్, పాడిరైతులు పాల్గొన్నారు.

## చల్లాను అభినందించిన బొల్లినేని

**వింజమూరు ,డిసెంబర్9,ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ – భవిష్యత్తుకు గారంటీ కు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి నూటికి నూరుశాతం పూర్తిచేసినందుకు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్‌ను మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ శనివారం అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వింజమూరు మండలంలో టిడిపి నాయకులు చల్లా శ్రీనివాసులును స్ఫూర్తిగా తీసుకొని బాబు షూరిటీ భవిష్యత్తుకు గారంటీ రిజిస్ట్రేషన్‌ను పూర్తిచేయాలని కోరారు. 2024ఎన్నికల్లో టిడిపి విజయఢంకా మ్రోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వరరావ్ ఈకార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నూరు శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలకొండ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



**వలేటివారిపాలెం డిశంబరు 9,ప్రభాతవార్త:** మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసి ంహస్వామి ఆలయం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ అన్నారు.ఇందుకు స్దానిక శాసనసభ్యుడు మహీధర్‌రెడ్డి అన్ని విదాల కృషిచేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.శనివారం ఆయన కుటుంబసమేతంగా మాలకొండ వచ్చారు. సుమారు 5గంటలపాటు శ్రీనారసింహసుదర్శహోమం నిర్వహించారు.అనంతరం స్వామివారికి అమ్మవారికి దామచర్ల చే ప్రధాన అర్చకులు గౌరి,నరసింహాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపని ఆయన పాత్రకేయులు ఆలయఅభివృద్ధిపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాదానంగా ఆయన మాట్లాడుతూ స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆలయ అభివృద్ధికి అన్ని విదాల కృషిచేస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం గురించి మాట్లాడుతూ ఇందుకు అవసరమైన చర్యలు జరుగుతున్నట్లు తెలుస్తుందన్నారు. అయితే అమ్మవారి ఆలయంకు వెళ్లే దారిలో మెట్లు బాగా పాడైపోయాయన్నారు.వీటిని వెంటనే రిపేరు చేయించాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు.ఆలయ అభివృద్ధికి తాను సైతం శక్తివంచనలేకుండా కృషిచేస్తానని తెలిపారు. ఇందులో బాగంగా శనివారం నాటి అన్నదాన కార్యక్రమానికి రూ.1.5ల క్షలు ఈవో కె.బి శ్రీనివాసరావుకు అంద చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దామచర్ల సతీమణి నాగ సత్యలత, కుమార్తెలు అనూషలక్ష్మి, తనూ లక్ష్మితోపాటు పలువురు బందువులు,ముఖ్యఅనుచరులు సోమినేని రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రూ.755లకు రూ.25లక్షల జీవితభీమా




**వలేటివారిపాలెం డిశంబరు 9, ప్రభా తవార్త :** ప్రజా శ్రేయస్సు దృష్ట్యా పోస్ట ల్‌శాఖ అందిస్తున్న హెల్త్‌ప్లస్ మరియు ఎక్స్‌ప్రెస్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకంను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కందుకూరు డివిజన్ పోస్టల్ ఏఎస్‌పీ మధుసూధనరావు తెలిపారు. ఈ పథకం ద్వారా ఏడాదికి కేవలం రూ.755ల ప్రీమియం చెల్లింపుతో రూ.25లక్షల ప్రమాదపు జీవితభీమా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.ఈ పథకంపై అవగాహన నిమిత్తం శనివారం ఆయన వలేటివారిపాలెంలో తన సిబ్బందితో క్యాంపెయిన్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుండి 65 ఏళ్లలోపు వయస్సున్న వారంతా ఈ పథకానికి అర్హులన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెందినా,అంగవైకల్యం కలిగినా, లేదా పక్షవాతం వచ్చినా పాలసీదారులు లేదా వారసులుకు ఈ పథకం లబ్దిచేకూరుతుందన్నారు.వీటితోపాటు వైద్యఖర్చులు, అంత్యక్రియ ఖర్చులు,మ్యారేజి ప్రయోజనం లభిస్తాయన్నారు.కేవలం నామమాత్రపు ప్రీమియంతో ఇంతటి బారీ సౌకర్యం గల ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని పేద మద్య తరగతి కుటుంబీలకు వరము లాంటిదని ఆయన వివరించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. చుండి ,అయ్యవారిపల్లె పోస్టు మాష్టర్స్ కె.లావణ్య, ప్రగడా నరసింహంలు మాట్లాడుతూ ఈ అవకాశం అన్ని పోస్టాపీసుల్లో అందుబాటులో ఉందన్నారు. అర్హత ఆసక్తి గల వారంతా ఆధార్‌కార్డు, ఫోన్‌న ంబరుతో సంప్రదించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పోస్టమాస్టర్ రాజేష్, బ్రాంచ్ పోస్టుమాష్టర్స్ అనూరాధ,రవి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఇన్సూరెన్స్ పాలసీలు అందచేశారు.

## కావలి కాలువకు సాగునీటి కేటాయింపులపై మంత్రి,ఎమ్మెల్యేలు స్పందించాలి

**బిట్రగుంట, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కావలి కాలువ కింద ఆయకట్టు రైతులకు సాగునీటి కేటాయింపులు చేసి నీటిని విడుదల చేయడంలో జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఉదయగిరి, కావలి శాసనసభ్యులు స్పందించాలని సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు డిమాండ్ చేశారు. మండలంలోని అనంతబొట్లవారికండ్రిక గ్రామంలో శనివారం రైతు నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తుఫాన్, భారీ వర్షాల కారణంగా సోమశిల ప్రాజెక్టుకు వచ్చిన నీటిలో కనీసం 5 టియంసిల నీరు కావలి కాలువకు వదిలే విధంగా జిల్లాకు చెందిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణ్, ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు కావలి కాలువ కింద వున్న చెరువులలో కొంత భాగం వర్షపు నీరు చేరి వుందని బోర్ల వున్న చోట నార్లు వేసి రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిని ఒక్క సారి చెరువులకు నింపితే ఈ పంటలు పండుతాయన్నారు. డైరెక్ట్ ఆయకట్టు కింద కొంత మేర వరి, కొంత ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులను ఆదుకున్నవారవుతారన్నారు. ఈ విషయమై రైతులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

## యువత క్రీడలలో చురుకతనాన్ని చూపించాలి



**కలువాయి డిసెంబర్ 9 ప్రభావార్త :** యువకులు క్రీడలపట్ల శ్రద్ద వహించి చురుకుతనంగా క్రీడలలో నైపుణ్యాన్ని చూపించాలని కలువాయి జడ్పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.కలువాయిలోని 1,2,3 సచివాలయాల పరిధిలోవిద్యార్థులు క్రీడాకారులకు శుక్రవారం ఆడుదాం ఆంధ్రాలో భాగంగా క్రికెట్ వాలీబాల్ ,కబడీ,ఖోఖో బ్యాట్‌మెంటన్ కిట్లను బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి,ఎంపిడిఒ గోవర్ధన్,ఎంఇఒ శేషగిరిరావులు పంపిణి చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా క్రీడలపట్ల ప్రత్యేక శ్రద్ద కనబరచి ఆడుదాం ఆంధ్రా ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించి అంతర్జాతీయ స్థాయిలో యువకులు క్రీడా స్ఫూర్తి నింపుకొని వారిని మరింతగా ప్రోత్సహించేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.15 సంవత్సరాలు నిండి ఉన్న యువతి యువకులు ఈనెల 13 వ తేదిలోపు రిజిష్టేషన్ చేసుకొని కార్యక్రమంలో పాల్గోనాలని కోరారు.అనంతరం బివిఎన్ఆర్ జడ్‌పిహైస్కూల్ నందు నిర్వహిస్తున్న మధ్యాహ్న బోజన పథకాన్ని ఆయన పరిశీలించారు.

## పసుపులేటిని కలిసిన తమ్మిశెట్టి రమాదేవి



**కావలి రూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్‌ను మహిళా కమీషన్ మాజీ సభ్యురాలు తమ్మినేని రమాదేవి శనివారం కావలిలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను దుశ్శాలువా, పూలమాలతో ఆమె ఘనంగా సత్కరించారు. అనంతరం వారు పలు విషయాలపై చర్చించుకున్నారు.

## సహృదయ ఫౌండేషన్ సహకారంతో ఒంటరి మహిళకు నిత్యావసర సరుకులు పంపిణీ




**కావలి రూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక 3వ వార్డుకు చెందిన ఒంటరి మహిళ పైడాల సుశీలకు శనివారం సహృదయ ఫౌండేషన్ సహకారంతో 10 వేల రూపాయలు విలువ చేసే బియ్యం, అన్ని రకాల పప్పులు, నూనె తదితర నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కాంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కాంద్ర సతీష్‌నాయుడు, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు వియంఎస్ఆర్ మాలిలు పాల్గొని వారి చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు అందజేశారు.అనంతరం కాంద్ర సతీష్‌నాయుడు మాట్లాడుతూ శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి అభాగ్యులైన మహిళలకు చేస్తున్న సేవలను కొనియాడారు. మహిళలకు ఉపాధి కల్పించేందుకు శిక్షణ ఇస్తూ మరోవైపు నిత్యావసర వస్తువులు, ఇతర మౌలిక సదుపాయాలు పలు సంస్థల సౌజన్యంతో అందించడం అభినందనీయమని తెలిపారు. వియంఎస్ఆర్ మాలి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎంతో మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించడమే కాకుండా కుట్టుమిషన్లు ఉచితంగా అందజేయడం ప్రశంసనీయమన్నారు. అమెరికాలోని సహృదయ ఫౌండేషన్ సహకారంతో ఎంతో మందికి నిత్యావసర వస్తువులు అందించడం తన అదృష్టమని మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పద్మ, రసూల్‌ఖాన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులు భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నామని సీడీపీఓ ఎం.అన్నపూర్ణ తెలిపారు. శనివారం నుండి దరఖాస్తుల స్వీకరణ పక్రియ ప్రారంభమైందని, పూర్తి చేసిన దరఖాస్తులతో పాటు తగిన అర్హత కలిగిన ధృవీకరణ పత్రాలు జతచేసి ఈనెల 19వ తేదీ సాయంత్రం లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. శనివారం ఆమె నెల్లూరులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త ఒకటి, అంగన్‌వాడీ సహాయకులు 10 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ పంచాయతీ లేదా వార్డు పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్ పద్దతి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ సహాయకులు పోస్టులకు దరఖాస్తు చేసుకొను అభ్యర్థులకు ప్రకటిత అర్హత కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. పదో తరగతి పాసు కాబడి ఉండాలని, ఈ ఏడాది జూలై 1వ తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు లోపు వయస్సు కలిగిన వారై ఉండాలని, స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలని, అవివాహితులు అనర్హులని పేర్కొన్నారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టుల ఎంపిక పక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు జరుగుతుందని కావున తమ ప్రాంతంలో ఖాళీగా ఉన్న పోస్టులకు ఏ కులం నిర్ణయించబడిందో సదరు కులం వారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె స్పష్టం చేశారు. ఎస్సీ,ఎస్టీ హ్యాబిటేషన్స్‌లోని పోస్టులకు పదో తరగతి పాసు కాబడిన వారు ఎవరు లేని యెడల తదుపరి తరగతుల వారు అర్హులని అన్నారు. 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, అప్పర్ ఏజ్ నందు మినహాయింపు లేదని ఆమె స్పష్టం చేశారు. ఖాళీల వివరాలను నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయాల నోటీసు బోర్డు నందు ప్రచురించడం జరిగిందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు కుల ధృవీకరణ, స్థానికత, విద్యార్హత, వివాహ స్థితి, ఆధార్ కార్డు తదితర ధృవీకరణ పత్రాలను జత చేసి తప్పనిసరిగా ఆన్‌లైన్ పద్దతిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

## రోడ్డు మరమ్మత్తుల పనులు వెంటనే చేపట్టాలి



**సైదాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** సైదాపురం, డేగపూడి రోడ్డు మరమ్మత్తుల పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంటా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సైదాపురంలోని రాపూరు రోడ్డు సమీపంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద రోడ్డు నిర్మాణ పనులకు వేసిన శంకుస్థాపన పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ శంకుస్థాపన చేసి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు చేపట్టలేదని, దీంతో ప్రయాణికులు నరకయాతన అనుభిస్తున్నారని తెలిపారు. తుఫాన్ బాధితులను ఆదుకుని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోండి



**జలదంకి,డిసెంబర్ 9,ప్రభాతవార్త :** సోమశిల జలాలను కావలి కాలువ ద్వారా జలదంకి మండలానికి విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలనీ వైసిపి నేత ఎస్వీ శేషారెడ్డి జిల్లా కలెక్టర్ హరినారాయన్ కు విజ్ఞప్తి చేశారు.శనివారం జలదంకి లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు విన్నవించారు.ప్రస్తుత రబీ సీజన్‌లో అదునులో వర్షాలు పడకా దిగాలు చెందిన కర్షకులకు మొన్న తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ఆశలు రేకెత్తించాయనీ అన్నారు.మండలంలోని చెరువులన్ని జలకల సంతరించుకున్న నేపథ్యంలో నారుమడులకు సిద్ధం అయ్యారనీ తెలిపారు.అంతకుముందు బోర్ల క్రింద నారుమడులు పోసుకున్న వారు వేతకు వచ్చి నాట్లు వేస్తున్నారనీ చెప్పారు.ఈ దశలో సోమశిల నీటినీ చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను నింపాలని కోరారు.దీంతో కాలువ క్రింద ఆయుకట్టు ,చెరువుల కింద పోలాలు వేతలు వేసుకోనే అవకాశం ఉందనీ వివరించారు.కావున తక్షణమే జిల్లా కలెక్టర్ సోమశిల ప్రాజెక్టు ఉన్నతాధికారులు స్పందించి నీటి విడుదలకు చర్యలు తీసుకోవానీ కోరారు.

## నేడు లోతుట్టు గ్రామలకు మంత్రి కాకాని రాక

**మనుబోలు,డిసెంబర్ 9,ప్రభాతవార్త :** మండలంలోని లోతట్టు గ్రామాలకు ఆదివారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి రానున్నరాని మండలపార్టీ కన్వీనర్ బి.హరగోపాల్‌రెడ్డి తెలిపారు.మిచౌంగ్ తుఫాన్ కు దెబ్బతిన్న వెంకన్నపాళెం ,బద్దేవోలు, కట్టువపల్లి, కొలనకుదూరు గ్రామాల్లో పర్యటిస్తారనీ తెలిపారు.మిచౌంగ్ తుఫాన్ లో వచ్చిన భారీ వర్షం,ఈదురు గాలులకు భారీ వరదలకు కొన్ని గ్రామాలు ముంపుకు గురైయ్యాయి.దెబ్బతిన్న నారుమల్లు,పలు ప్రాంతాలను మంత్రి పరిశీలిస్తారనీ ఆయన తెలిపారు.

## కోలుకుంటున్న మనుబోలు మండలం



**మనుబోలు,డిసెంబర్ 9,ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ తాకిడి నుండి మనుబోలు మండలం కోలుకుంటుంది.గత సోమవారం రాత్రి మిచౌంగ్ తుఫాన్ వలన భారీ వర్షం,ఈదురు గాలులతో మండలం అతులాకుతలం అయ్యింది.కండలేరు,పట్టేల్లకాలువ వరదలతో రబీ నారుమడులు తుడుచుకుపెట్టుకు పోయాయి.ఎపి ట్రాన్స్‌కో కి మిచౌంగ్ తుఫాన్ తీవ్ర నాష్టాన్ని కలిగించింది.మూడు రోజుల పాటు కరెంటు అంతరాయం,తాగునీటి కష్టాలు ఎదుర్కొన్న మండల ప్రజలు ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితికి వస్తున్నారు.పోసుకున్న సుగర్‌లెస్ విత్తనాలు ముంపుకు గురై ,సుగర్‌లేస్ అదును తప్పింది.ఇప్పుడు కొత్త రంగం వరి వంగడాలు,వెయ్యిన్ని పది రకాల నార్లు పోసేసారు.అతివృష్టి,అనావృష్టి రైతులకు శాపంగా మారింది.

## ఓటరు నమోదు లో పారదర్శంగా వ్యవహరించండి



**వరికుంటపాడు,డిసెంబర్ 9,ప్రభాతవార్త :** వజ్రాయుదం లాంటి ఓటు హక్కు ను కల్పించడంలో అధికారులు పారదర్శంగా వ్యవహరించాలనీ జనసేన ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు బిఎల్‌వోలను విజ్ఞప్తి చేశారు.శనివారం మండల కేంద్రంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఓటు హక్కు మనందరి హక్కు అనేకార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు రసూల్ పఠాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమములో పాల్గొన్న ఉదయగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొట్టే వెంకటేశ్వర్లు పాల్గోని,మాట్లాడుతూ డిసెంబర్ 9 తేది ఆఖరి రోజు కావడంతో తమ అధినేత సూచన మేరకు నియోజకవర్గంలో ఆరు వందల ఓట్లను చేర్పుల కోసం దరఖాస్తు చేశామన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకొవాలని యువతకు సూచించారు.ఓటు హక్కు అనేది ఎంతో విలువైనదని,కాబట్టి ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.అనంతరం వరికుంటపాడు సచివాలయం లో బిఎల్‌వోలకు ఓటు నమోదు దరఖాస్తులను అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనీ కోరారు.ఈ కార్యక్రమములో జనసైనికులు మాధవ్,కొండయ్య,నితీష్,ఉప్పుటూరి కార్తిక్,నిఖిల్,వెంకటేష్,జగ్గయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు రోడ్డులో మెజిస్టిక్ అపార్ట్‌మెంట్‌లో నూతన గృహ ప్రవేశం



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డులో మెజిస్టిక్ అపార్ట్‌మెంట్‌లో నూతన గృహ ప్రవేశం చేసిన వైసీపీ నేత, వార్డు సభ్యుడు బెల్లంకొండ విజయకుమార్ దంపతులను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ సుబ్బారెడ్డి, నేతలు అనూప్‌రెడ్డి, సాయియశ్వంత్‌రెడ్డి, శేఖర్‌స్వామి, జగదీష్ స్వామి తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ ఆయాలు పోస్టులు 9 ఖాళీగా ఉన్నాయని, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 19వ తేది సాయంత్రంలోగా దరఖాస్తులు పంపాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పి. జ్యోతి శనివారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని కోవూరు మండలానికి సంబంధించిన కోవూరు అరుంధతీయవాడ(ఎస్సీ) , వేగూరు-2కు సంబంధించి (ఓసీ) , పాటూరు 1కు సంబంధించి (ఓసీ) , బుచ్చిరెడ్డిపాలెంకు సంబంధించి గాంధీనగర్ మెయిన్ (ఓసీ), కొడవలూరు మండలం దామేగుంట (ఓసీ), కొడవలూరు మండలం రామన్నపాలెం (ఎస్సీ) , కొడవలూరు మండలం సౌత్ గండవరం పంచాయతీకి సంబంధించి చింతచెలిక (ఓసీ), యల్లాయపాలెం-2 (ఓసీ), విడవలూరు మండలం వావిళ్ల (ఎస్సీ) అంగన్‌వాడీ ఆయాలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ పోస్టులకు సంబంధించి అర్హత గల అభ్యర్థులు తమ పంచాయతీ లేదా వారునడ పరిధిలోని గ్రామ సచివాలయాల్లో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతి పాసై జూలై 1వ తేది నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తమ ప్రాంతంలో ఖాళీగా ఉన్న పోస్టు ఏ కులంకు నిర్ణయించబడిందో సదరు కులం వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి ఆయా పంచాయతీల్లో నోటీసు బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారునికి ప్రసన్న వితరణ



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలో మైపాడు తూర్పుపాలెంకు చెందిన కటారి యాదగిరి షార్ట్‌పుట్‌లో ప్రపంచ స్థాయిలో పోటీలో గెలుపొంది సిల్వర్ మెడల్ సాధించారు. అంతర్జాతీయ ఒలింపిక్ క్రీడలకు థాయిలాండ్ పోవుటకు దివ్యాంగుడైన కటారి యాదగిరికి ప్రోత్సాహంగా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆదివారం తమ నివాసంలో 20 వేల రూపాయల ఆర్థికసాయంను కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అందజేశారు. అదేవిధంగా మైపాడు తూర్పుపాలెంకు చెందిన పాముల ప్రతాప్ తల్లిదండ్రులను కోల్పోవడంతో నల్లపరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 20 వేల రూపాయలను బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండలానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు కళ్యాణ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ విజయకుమార్, తదితరులు ఉన్నారు.

## బొల్లినేని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు దిశానిర్ధేశం



**ఉదయగిరి,డిసెంబర్9,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉదయగిరి మండలంలో నిర్వహించి తలపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం విధివిధానాలపై ఓటర్ ముసాయిదా వెలువడిన జాబితాలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,తెలుగుదేశం పార్టీ ఓటింగ్‌కు అన్యాయం జరకుండాబూత్ స్థాయి నుండి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు.బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకునివెళ్లే క్రమంలో ప్రజలు పూర్తి అవగాహన కల్పించాలని,గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఒక్కడే రాష్ట్రాన్ని వైసీపీ రాక్షస పాలన నుండి కాపాడగలరని 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న,మాజీ జడ్పీటీసీ సభ్యులు చెంచలబాబుయాదవ్,తెలుగుదేశం పార్టీ లీగల్‌సెట్ మాజీ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు,నరసింహులు,రియాజ్,రాజా,సందానీ,గూడూరు వెంకటేశ్వర్లు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ఘనంగా నిర్వహించిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఉదయగిరి,డిసెంబర్9,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు,యుపిఐ మాజీ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దుద్దుకూరు రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పదవులను ,ప్రాణాలను పణంగా పెట్టిన శ్రీమతి సోనియాగాంధీ కుటుంబం దేశంకోసం తమ జీవితాలను ధారబోసిన ఉక్కు మహిళ అని ఆయన కొనియాడారు.పార్టీని బలంగా నడిపిస్తూ రాహుల్ గాంధీ జోడో యాత్రతో దక్షణాధిలో అద్భుతమైన విజయాలు కాంగ్రెస్ పార్టీ చేపట్టిందని ఆయన తెలిపారు.శ్రీమతి సోనియాగాంధీ దేశంకోసం ఎన్నోసార్లు పదవులను తృణపాయంగా వదిలేశారని,కాంగ్రెస్ పార్టీలో వచ్చిన ఒడిదుడుకులను తట్టుకుని నిలబడి ఇతర పార్టీల వారికి బలమైన నాయకురాలిగా నిలబడ్డారని తెలిపారు.ఇలాంటి పుట్టిన రోజులు ఆమె మరెన్నో జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు కోరుకుంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి అభిమానుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,మాజీ ఎంపీపీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**జలదంకి,డిసెంబర్ 9,ప్రభాతవార్త :** మండలంలోని అంగన్‌వాడీ లలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనీవింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మజా కుమారి నేడు ఒక ప్రకటనలో కోరారు.చామదల పంచాయతీ పరిధిలోని ఆదిరెడ్డిపాళెం మెయిన్,కేశవరం పంచాయతీ పరిధిలోని తిమ్మాసముద్రం ఎస్సీ అంగన్‌వాడి అలాగే కలిగిరి మండలం రాజుపాళెం ఓసి సెంటర్,వీర్నకల్లు ఓసి సెంటర్ లలో సహాయకురాల(ఆయా) పోస్టులకు దరఖాస్తు చేయాలనీ ఆమె తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి,21 సంవత్సరాలు నిండి,35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి,స్థానికంగా వివాహిత మహిళలు అర్హులని చెప్పారు.ఈ నెల 9 వ తేది నుండి 19 వ తేది వరకు దరఖాస్తు గడువు అని కావున అర్హత కలిగిన అభ్యర్థులు ఆయా పంచాయతీలోని సచివాలయాల్లో ఆన్‌లైన్ పద్దతిలో దరఖాస్తు చేసుకోవాలనీ కోరారు.

## సంగం-పొదలకూరు ఆర్టీసి బస్సులో చోరి

**సంగం డిసెంబర్ 9 ప్రభాతవార్త :** సంగం-పొదలకూరు ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలి వద్ద పర్స్ చోరికి గురైంది. సంగం శివాలయం సెంటర్‌లో దిగిన వెంటనే చోరి జరిగిందని గుర్తించిన ఆమె లబోదిబో మంటు పోలీసుల్ని ఆశ్రయించింది. పర్స్‌లో ఒకటిన్నార సవర్ చైన్, మూడు ఉంగరాలు, 4 వేల రూపాయాలు నగదు ఉన్నట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్లూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త** అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిధిగా కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల సంభవించిన తుఫాన్ ధాటికి విద్యుత్, వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్అండ్‌బి శాఖలలో జరిగిన ఇబ్బందుల్ని ఏ విధంగా ఎదుర్కొన్నారని అడిగి తెలుసు కున్నారు. అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేసినందుకు వారిని అభినందించారు. లోటుపాట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో జ్యోతి, కమిషనర్ ఫణికుమార్, ఇన్‌చార్జ్ ఎఇ షరీఫ్, హౌసింగ్ ఇన్‌చార్జ్ ఎఇ కిరణ్, ఇరిగేషన్ ఎఇ వినయ్, మండల వ్యవసాయ ఇన్‌చార్జ్ ఎవో లలిత, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, గుమ్మడి సురేంద్ర, వాసు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, అధికారులు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం-ఆంధ్ర - ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి





**బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త** గ్రామీణస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డిప్రసన్న కుమార్‌రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో ఆడుదాం-ఆంధ్రా కిట్లు పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసినా అది ఒక చరిత్ర అని ప్రశంసించారు. ఆడుదాం ఆంధ్రతో ఆరోగ్య కరమైన రాష్ట్రంగా ఆం ధ్రాన్ని తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి నవంబర్ 27 నుండి డిసెంబర్ 13 వరకు ఆన్‌లైన్ రిజిష్టేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింని చెప్పారు. ఇప్పటి వరకు రిజిష్టేషన్ 35 లక్షల 75 వేల 665 మంది రిజిష్టేషన్ అయ్యారు. అందులో పురుషులు 22 లక్షల 75 వేల 689 కాగా స్త్రీలు 12 లక్షాల 99 వేల 67 మంది రిజిష్టేషన్ చేసుకోవడం జరిగింది. 2023 డిసెంబర్ 15 నుండి 2024 ఫిబ్రవరి వరకు 5 వేరువేరు దశలలో క్రీడలు ప్రారంభం అవుతాయి. జనవరి 31 న రాష్ట్రస్థాయి పోటీలుంటాయి. గ్రామ స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించాలనే ముఖ్యమంత్రి ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్ర మానికి 100 కోట్లు వెచ్చించడం జరిందని తెలిపారు. 23 సచివాలయాలకు క్రికెట్‌కిట్లు, వాలి బాల్, బ్యాట్ మెంటన్ తదితర కిట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా చితికి పోయిన అనేక కుటుంబాలలో ఉన్న క్రీడాకారులను వెలికితీయాలన్నదే లక్ష్యం, ప్రజాప్రతి నిధులు, జడ్‌పిటిసిలు, చైర్‌పర్స న్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డుమెంబర్లు అందరు ఈకార్యక్రమంలో పాల్గోని ప్రోత్సహించాలని అన్నారు. తుపాన్ విషయంలో చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిదులు అందరు బాగా చేశారని అందర్ని అభినందించారు. ఈకార్యక్రమంలో వైసిపినాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, తహసిల్దారు సుధీర్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు కమీషనరన్ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ అద్యక్షులు టంగూరుమల్లికార్జునరెడ్డి, మండలపార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు శివకుమార్‌రెడ్డి, చేర్ల ప్రసాద్‌యాదవ్, రాచూరు సత్యనారాయణ, నాయకులు గుంటూరు వెంకటేశ్వర్లు, పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, డాక్టర్ అల్లాబక్ష్, కౌన్సిలర్ షేక్ .షకిలాబేగం, రేబాల సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ, లఘుంతోటి మస్తానయ్య, నాగసుబ్బారెడ్డి, జొన్నవాడ నాయకులు సాగర్, మురళీ, శివకుమార్, ఎ.ఒ మంజులమ్మ, విఆ పిఆరిడి రాంమోహన్, ట్రాన్స్‌కోఏడి శ్రీనివాసులు, ఏఇ సురేష్, వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, సచివా లయం సిబ్బంది, ఎస్‌ఐ మహేంద్ర, గుమ్మరఘురామయ్య, చెల్లాయపాళెం వెంకయ్య, శేషు, నాగిరెడ్డి ద్వార కనాద్‌రెడ్డి, కౌన్సిలర్ శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# పీరకుమార్‌కి అర్ధశాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం



**కావలి రూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త** కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీలో అర్ధశాస్త్ర విభాగంలో పార్ట్‌టైం రీసెర్చ్ స్కాలరైన పీరకుమార్‌కి విక్రమ సింహపురి యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన 'వృద్ధి, అస్థిరిత, సరఫరా ప్రతి స్పందనలు(ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పంటలపై అధ్యయనం) అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ లభించింది. సీనియర్ ప్రొఫెసర్ ఎన్.ఆర్.వి.రమణారెడ్డి మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధన చేసి విశ్వవిద్యాలయానికి సిద్ధాంతం సమర్పించారు. ప్రతి మనిషికి అత్యవసరమైన ఆహారం, ఇది తగినంత ఉత్పత్తి అయినప్పుడే మానవ సంక్షేమం, తద్వారా దేశాభివృద్ధి సాధ్యమగునని అందుకు వ్యవసాయం అనుకూల వాతావరాణాన్ని రైతులు కల్పించుకోవాల్సిందిగా ప్రభుత్వం సుస్థిర అభివృద్ధికి అన్న చర్యలు చేపట్టాల్సిందిగా సిద్ధాంతంలో పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన పీరకుమార్‌ని విశ్వవిద్యాలయం అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.శ్రీనివాసరావు, సహాయ ఆచార్యులు డాక్టర్ పి.శ్రీనివాస్, అధ్యాప కులు, సహ పరిశోధనా విద్యార్థులు, మిత్రులు, అకడమిక్ కన్సల్టెంట్స్, విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా పీరకుమార్ తనకు పరిశోధనపై ఆసక్తిని రేకెత్తించి మార్గదర్శకం చేసిన గైడ్ సీనియర్ ప్రొఫెసర్ ఎన్.ఆర్.వి.రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# "అపుస్మా" ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు




**నెల్లూరు, డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా అపుస్మా ఆధ్వర్యంలో జిల్లాలోని అపుస్మా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఆదివారం నగరంలోని స్థానిక శ్రీ నేతాజీ పైలెట్ హైస్కూల్‌లో సోషల్ స్టడీస్ సబ్జెక్టుపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతన శ్రీదర్ మాట్లాడుతు గత మూడు నెలలనుండి ఒక్కో సబ్జెక్టుపై అవగాహన తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. దీంతో అధ్యాపకుల్లో నైపుణ్యం పెరిగిందని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలుసాధించటం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణని తెలిపారు. ప్రతి నెల రెండవ శనివారం ఒక్కో సబ్జెక్టుపై తరగతులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్‌చే సోషల్ స్టడీస్‌పై అవగాహన కల్పించామన్నారు. ఈ తరగుతులు విజయవంతంగా జరిగేందుకు కృషిచేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు సుబ్బారెడ్డి, వెంకట్రామయ్య, పివి.కృష్ణారావు, శంకర్ రావూర్, మహేంద్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి కళాశాలకు ఎడ్యూసిల్క్ ఫౌండేషన్ అవార్డు

**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలకు ఒరిస్సాలోని భువనేశ్వర్‌కు చెందిన ఎడ్యూసిల్క్ ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక అవార్డును అందజేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌పై అవగాహన కల్పించేలా తమ కళాశాల విభాగాధిపతులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా తమ కళాశాల విద్యార్థులు రోబోటిక్ ప్రాసెస్ ఆటోమిషన్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి వివిధ కోర్సుల్లో ఇంటర్న్‌షిప్ పూర్తిచేసినందుకు భువనేశ్వర్‌కు చెందిన ఈ సంస్థ అవార్డును అందజేయడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, డాక్టర్ కె. రాధిక, వైవీ రమేష్, సీహెచ్ శిల్పి ప్రియాంకలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**సైదాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సమీపంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో నిమ్మ, సవక, బొప్పాయి, మిర్చి పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకుని నష్టపరిహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి రమేష్, డివిజన్ కార్యదర్శి చంగలరావు, కృష్ణయ్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రాష్ట్రానికి అవసరం



**నెల్లూరు డిసెంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం** ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ రాష్ట్రానికి నారా చంద్ర బాబు నాయుడుని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 53, 54 డివిజన్ల నాయకులతో వెంకటేశ్వరపురంలోని టీడీపీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లు, బిఎల్‌ఏలతో అబ్దుల్‌అజీజ్ సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ ఆఖరిరోజు కావడంతో అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. రాష్ట్రంలోని ఇప్పటి పరిణామాల దృష్ట్యా సమసమాజం కోసం, ప్రజల సమన్యాయం కోసం టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇరిపెరబుల్ డ్యామేజ్ జరిగిందని, అందరం కలిసికట్టుగా పనిచేస్తే ఈ రాక్షస ప్రభుత్వ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలమన్నారు. ఈ సమావేశంలో జహీర్‌బాషా, సుధీర్, సుధాకర్‌రెడ్డి, ఇబ్రహీం, ఖాదర్‌బాషా, సాజీద్, షమీం, శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం



**నెల్లూరు, డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య** మిచాంగ్ తుఫాను భాదితులను ఆదుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శిగునుకుల కిషోర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురం మెయిన్‌రోడ్డులో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తమ పార్టీ 53,54డివిజన్ల నాయకులు కుక్కప్రభాకర్ చేతులమీదుగా జెండా ఆవిష్కరణను చేయటం సంతోషంగా ఉందన్నారు. తమపార్టీ నెల్లూరు నగర నిర్దేశకులు జాతీయ మీడియా ప్రతినిది, క్రమశిక్షణా కమిటి సభ్యులు వేములపాటి అజయ్ సూచనలో మేరకు నగరంలో చిరంజీవి యువత, మోగా అభిమానులు అందరిని కలిపి తమ పార్టీని బలోపేతం చేయటమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. వైకాపా పార్టీ అధికారంలోని వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. తుఫాను సమయంలో ప్రభుత్వ తీరు సంతృప్తిగా లేదన్నారు. ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేఖతతో ఉన్నారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట తప్పటంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందె వేసిన చెయ్యి అని దుయ్యబట్టారు. పిఆర్‌సి అమలు, ఉద్యోగులను ఆదుకోవటం, నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్, రోడ్ల మరమత్తులు తదితర అంశాల్లో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఇది ఇలా ఉంటే నగరంలో అనేక సమస్యలు తాండవిస్తున్నా ఎమ్మెలే పట్టించుకోక పోవటం దారుణమన్నారు. ప్రజా అగ్రహానికి గురైన ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని, తెలంగానాలో ఎన్నికల ఫలితాలు ఇందుకు ప్రత్యక్ష్యనిదర్శనమన్నారు. రాష్ట్రంలో కూడా రానున్న ఎన్నికల్లో వైకాపాకు ఇదే పరిస్థతి వసర్తుందని జోస్యం చెప్పారు. తెలుగుదేశం, జనసేన పార్టీల కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారని, ఇరు పార్టీల కలయికతో రానున్న ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేయటం తద్యమన్నారు. అలాగే తమ నాయకులు నాందెడ్ల మనోహర్, అజయ్, ల సూచలతో నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, మురళీరెడ్డి, జిల్లా కార్యదర్శి హరిరెడ్డి, రేణుక, హైమావతి, గుర్రం కిషోర్‌బాబు, 5వ డివిజన్ నాయకులు మోష, రేణుక, కార్తీక, మౌనేష్, హేమచంద్ర, ఖలీల్, శ్రీనివాసులురెడ్డి, సుబ్బారాయుడు, బన్నీ, వర, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా రాజీకి వీలు పడే కేసులను లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యే కేసులకు పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌లో రాజీకి వీలుపడే కేసులన్నింటినీ పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయణి లోక్ అదాలత్‌కు సంబంధించిన పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, న్యాయవాదులు, తదితరులు ఉన్నారు.

# అధికారులు బిజీ.. బిజీ



**కోవూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఓటు నమోదుకు ఆఖరి రోజు కావడంతో అధికారులు, బీఎల్‌వోలు పూర్తిస్థాయిలో బిజీ అయ్యారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం డిసెంబర్ 9 ఆఖరు కావడంతో దీనికి సంబంధించి ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాల, డిగ్రీ కళాశాలలు కూడా యువతకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. డిసెంబర్ 9వ తేది నాటికి ఫారం-6లో నమోదైన ఓటర్ల వివరాలు నిశితంగా పరిశీలించి నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, సీనియర్ అసిస్టెంట్ సుధా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, బీఎల్‌వోలు ఉన్నారు.

# ఆదానిపోర్టు ఆధ్వర్యంలో గ్రామాలకు త్రాగునీరు




**ముత్తుకూరు, డిసెంబర్9, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగింది. గత నాలుగు రోజులుగా గ్రామాల్లో నీటిసరఫరాను కొనసాగించారు. మీచౌంగ్ తుఫాన్ కారణంగా ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనడంతో ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజెరావు సూచనల మేరకు వాటర్ డిపార్ట్మెంట్ తమ ట్యాంకర్ల ద్వారా గుమ్మలదిబ్బ పాతూరు, గుమ్మలదిబ్బ, కొత్తూరు, తమ్మినపట్నం, వరగలి, లింగవరం పరిసర ప్రాంతాల్లో నీటిని సరఫరా చేయడం జరిగింది. ఆదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక భాధ్యతలో భాగంగా ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని సీఈవో తో పాటు కార్పొరేట్ అఫైర్స్ హెడ్ గంటా వేణుగోపాల్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ మేనేజర్ రేవు శివయ్య, వాటర్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య అకాడమీలో ఉద్యోగ సాధనపై అవగాహన సదస్సు

**నెల్లూరు, డిసెంబరు9 ప్రభాతవార్త-విద్య** గ్రూప్-1, గ్రూప్2 పోస్టులసాధనకై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు తమ సంస్థ ఆద్వర్యంలో నేడు భారీ అవగాహన సదస్సును నిర్వహించనున్నామని ఆచార్య అకాడమీ సంస్థ డైరెక్టర్ మెహన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపిపిఎస్సీ విడుదల చేసిన నోటిపికేషన్‌లో గ్రూప్-1లో 81 పోస్టులు, గ్రూప్-2లో 897 పోస్టులు ఉన్నాయన్నారు. వీటిని సాధించాలనుకునే యువతకు 2012లో గ్రూప్-1లో రాష్ట్రంలో ప్రధనమస్థానంలో నిలిచి ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ జిఎస్టీగా విధులు నిర్వహిస్తున్న వై.వెంకటేశ్వర్లు, 2011 గ్రూప్స్‌లో టాపర్‌గా నిలిచిన కుడా విసీ వై.ఓ నందన్, సీనియర్ జాతీయ ప్యాకల్టీ డాక్టర్ రవీంద్రారెడ్డి లు శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. ఈ క్లాసుల్లో పల్గొనదలచినవారు విఆర్‌సి సెంటర్ లీలామహల్ దగ్గర ఉన్న కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9666963973కి కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

# రైతులకు పంట నష్టం చెల్లించాలంటు ఎమ్మెల్యేకి వినతి



**బుచ్చి డిసెంబర్ 9 ప్రభాతవార్త :** మిచాంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతాంగానికి ప్రభుత్వం ఏకరాకు ఒక బస్తా విత్తనాలు అందించేందుకు సర్వే నిర్వహిస్తుందని అయితే అధికబాగం నాట్లు వేసి, ఒక దఫా పిండి చల్లిన రైతులు దాదాపు ఎకరాకు 10 నుండి 12 వేల రూపాయాల వరకు ఖర్చు చేశారని రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని బిజెపి నాయకులు గండి రఘురామయ్య ఆద్వర్యంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఈవిషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి రైతులకు నష్టపరిహారం అందిచే విధంగా చూస్తామని హామి ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు పెజ్జాయి కృష్ణారెడ్డి, వన్నెపంట బాల రాఘవరెడ్డి, గంజం పెంచలప్రసాద్, జిల్లి పెంచలయ్య, నిడిగల్లు శ్రీదర్, పార్టీనాయకులు పాల్గోన్నారు.